అఖిలభారత అంతర విశ్వవిద్యాలయాల టేబుల్ టెన్నిస్ పోటీలకు డైట్ విద్యార్థిని

విశాలాంధ్ర-అనకాపల్లి: స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (అటానమస్) కళాశాలలో సివిల్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కే.సింధు ఇటీవల జేఎన్టీయూ జీవి విశ్వ విద్యాలయ అంతర కళాశాల టేబుల్ టెన్నిస్ పోటీలలో సెలెక్ట్ అయింది. ఈనెల జనవరి.3.4.5. తేదీలలో ఏయం ఈటి యూనివర్సిటీ చెన్నై లో జరుగు అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొన్నట్టు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి సి హెచ్ శ్రీనివాసరావు తెలిపారు .పై పోటీలకు తమ కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం పట్ల కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ , ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్: జే .గణేష్ ప్రసాద్ రెడ్డి , డీన్ కె కృష్ణనాగు, డీన్ అడ్మిన్స్టా. డాక్టర్ కె ఈశ్వరరావు కళాశాల అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

తాండవ అభివృద్ధికి నిధులు మంజూరు

చైర్మన్ కరక సత్యనారాయణ..

విశాలాంధ్ర-నాతవరం: తాండవ ప్రాజెక్ట్ అభివృద్ధికి ప్రభుత్వం రెండు కోట్ల 10 లక్షలు కేటాయించిందని చైర్మన్ కరక సత్యనారాయణ అన్నారు. చైర్మన్గా గెలిచిన తర్వాత గురువారం ప్రాజెక్ట్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డామేజ్ అయిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలపడం జరిగింది.త్వరలోనే గెలుపొందిన నీటి సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి, పనులు జాబితాను గుర్తించి తద్వారా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ. ఈ.బాల సూర్యం, తాండవ వైస్ చైర్మన్ మేడపు రెడ్డి జోగి బాబు, నాతవరం మండల పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, డి ఈ అనురాధ, ఎ . ఈ.ప్రేమ్ కుమార్, శ్యామ్, మాజీ ఎంపీటీసీలు కసాపు నూకరాజు ,శివలంక మల్లేశ్వరరావు, తెలుగు యువత ఉపాధ్యక్షుడు కసింకోట గోవిందరావు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ పోలీస్ స్టేషన్ వెనుక గల గెద్దం వారి వీధిలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు ఎన్ఆర్ఈ జిఎస్ నిధులు 5.70 లక్షలు మంజూరు కావడంతో సీసీ రోడ్డు పనులకు మేజర్ పంచాయతీ సర్పంచ్ దెద్దం ప్రసాదరావు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మేజర్ పంచాయతీలో గ్రామ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు, పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా పాలకవర్గ సభ్యులు పనిచేస్తున్నారని అన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించడంతో స్థానిక గెద్దం వీధి కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు బర్ల రమణ, పల్లా తాతారావు ,కోరాడ శ్రీనివాసరావు, రోమాల చంద్రశేఖర్ ,గొర్లి కుమార స్వామి, కోన సోమేశ్వరరావు, చింతల శ్రీనివాసరావు, టి. రమణ, గెద్దం రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలల చైర్మన్ ల విధులపై ఒకరోజు శిక్షణ

విశాలాంధ్ర-కెకోటపాడు: మండలంలో ఉన్న ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్కూల్ కమిటీ మేనేజ్మెంట్ చైర్మన్ లకు గురువారం ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసారు.స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు మరియు చైర్మన్ ల విధులు బాధ్యతలు వివరించడం తో పాటు , పాఠశాలకు సక్రమంగా రాని విద్యార్థులను గుర్తించి ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేటట్లు చూడాలని ఎంఈఓ కే సత్యనారాయణ కోరారు . అలాగే డ్రాప్స్ గుర్తించి పాఠశాలలో జాయిన్ చేయుట ఎస్ఎంసి మీటింగ్స్ నిర్వహించుట పాఠశాల అభివృద్ధికి కావలసిన మౌలిక వసతులను గుర్తించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించినట్లు చూడాలని , టాయిలెట్లు నిర్వహణకు అందిస్తున్న కెమికల్స్ తో టాయిలెట్లు క్లీన్ చేయుట , బాలల హక్కులు పరిరక్షణ , పాఠశాల ఆస్తుల కాపాడుట తదితర అంశముల గూర్చి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 డివిడి ప్రసాద్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు కె శ్రీనివాస్ బి శ్రీరామ్ పాల్గొన్నారు.

సాగు భూములకు నష్టపరిహారం చెల్లించాలి

ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కి వినతి

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో రాజయ్య పేట, బుచ్చి రాజు పేట,చందనాడ,వేంపాడు,డి ఎల్ పురం గ్రామాల్లో ప్రభుత్వం వారు ఏపీఐఐసీ ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ పేరుతో సేకరిస్తున్న భూములలో సాగు భూములకు నష్టపరిహారం చెల్లించకుండా అధికారులు సర్వే లు పేరు చెప్పి కాలయాపన చేస్తూ నష్టపరిహారం చెల్లించకుండా కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నారు దీని పై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజేష్ ఆధ్వర్యంలో ఏపీ ఐఐసి జోనల్ మేనేజర్, అసిస్టెంట్ జోనల్ మేనేజర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జోనల్ మేనేజర్ స్పందిస్తూ సమస్య ను వెంటనే కలెక్టర్ గారు దృష్టికి తీసుకుని వెళ్లి భూములకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.గోవింద్ ,టి.ప్రసాద్, ఎం.బైరాగిరాజు,పి.మాధవస్వామి,సి.హెచ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పరవాడ : సింహాద్రి ఎన్టీపీసీలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను సంస్థ సీజీఎం సమీర్ శర్మ గురువారం ఆవిష్కరించారు. అనంతరం సిజిఎం మాట్లాడుతూ ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సీపీజీ సిజీఎం పరిదా, విపిజి జీఎం నవాహు, టీ.ఎస్ జీఎం శ్రీ పద్మ ప్రియ, హెచ్ ఆర్ ఏజీఎం బీబీ పాత్ర, డీజీఎం అనిత్ కుమార్, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అజ్మీర. వేంకటేశ్వరరావు, అధ్యక్షులు చంద్రశేఖర్, బి. నరసింహ, పీవీ.సత్యనారాయణరాజు, కార్యవర్గ సభ్యులు తాత బాబు, సురేష్, చినబ్బాయ్, సింహాచలం, బనశ్రీ బౌరి, ఉదయ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ సభ్యులు , వర్క్ మన్ యూనియన్ నాయకులు, ఎన్టీపీసీ సింహాద్రి ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-మాకవరపాలెం :గ్రామాల్లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు భూ సర్వే కృష్ణమూర్తి తెలిపారు. గురువారం జీ. కోడూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. అనంతరం డీటీ మాట్లాడుతూ.. భూ సమస్యలు ఏమైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని వాటిని పరిశీలించి పరిష్కారం చూపుతామన్నారు. రికార్డులు సక్రమంగా ఉన్న వారు మ్యుటేషన్లకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జైరాం, వీఆర్వో కమల పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్లను కలెక్టర్ విజయ్‌కృష్ణన్ తనిఖీ

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: జిల్లాలో సదరం సర్టిఫికెట్స్ తనిఖీకి షెడ్యూలు రూపొందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు, సెర్ప్ సీఈవో వీరపాండ్యన్ అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో మంచం పట్టి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పొందుతున్న వారి ధ్రువీకరణ పత్రాలను మొదటిదశలో పరిశీలించడం జరుగుతుందని, సదరం సర్టిఫికెట్స్ ద్వారా అనేక మంది అనర్హులు పెన్షన్లు పొందుతున్నట్లుగా ఆరోపణలు నేపధ్యంలో తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలతో అక్రమంగా పింఛన్లు పొందే వారిని తొలగించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని కృష్ణ బాబు తెలిపారు. అందులో భాగంగా పరిశీలన చేపడుతున్నామన్నారు. ఇందుకోసం వైద్య బృందాలను నియమిస్తామన్నారు. సధరమ్ ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలను నిశితంగా పరిశీలించాలన్నారు. పరిశీలన కొరకు ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విషయాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నకిలీ ధ్రువీకరణ పత్రాలు, ట్యాంపరింగ్ వంటి వాటిపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేకంగా నియమించిన వైద్య బృందాలకు సహాయ సహకారాలు అందించడానికి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లను నియమించాలన్నారు. వారి ద్వారా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి విచారించాలన్నారు. అనర్హులుంటే వారి వివరాలను సంబంధిత వైద్యాధికారులు తక్షణమే యాప్ లో నమోదు చేయాలన్నారు. వైద్యుల ధ్రువీకరణతో ధ్రువీకరణ పత్రాలు సైతం రద్దు అవుతాయన్నారు. నూరు శాతం నిక్కచ్చిగా పరిశీలన, విచారణ ప్రక్రియ జరుగుతుందన్నారు. బృందాలను పర్యవేక్షించుకోవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ జిల్లా అదికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు విచారణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వైద్య బృందాల పరిశీలన కొరకు సూక్ష్మ ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృది సంస్థ ప్రాజెక్టు డెరెక్టరు కె. శచీదేవి, జిల్లా పంచాయతీ అధికారి ఆర్. శిరీషా రాణీ, జిల్లా వైద్య ఆరోగ్యఅధికారి డా. పి. రవికుమార్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి అనకాపల్లి ఎస్. మంజులవాణి ఇతర అదికారులు పాల్గొన్నారు. ...

బహుజన గర్జన మహాసభను విజయవంతం చేయండి

బహుజన రక్షణ పోరాట సమితి నాయకులు

విశాలాంధ్ర-నర్సీపట్నం : ఇటీవల నర్సీపట్నం కొత్తవీధి లో సర్వసుద్ధి నాగేశ్వరరావు అనే వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన పాఠకులకు విధితమే. ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా బాధిత కుటుంబానికి అండగా నిలబడాలనే ఉద్దేశంతో యాదవ సంఘం, బహుజన రక్షణ పోరాట సమితి ఆధ్వర్యంలో కొంత నగదును సేకరించి ఇవ్వడానికి సన్నద్ధమవు తున్నామని, ఈనెల 5వ తేదీ ఆదివారం శ్రీకన్య కూడలి నుంచి అభిడ్ సెంటర్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించి సిటీ క్లబ్ ఆవరణలో జరిగే సమావేశానికి నాలుగు మండలాల నుంచి సంఘటితంగా హాజరుకావాలని బహుజన రక్షణ పోరాట సమితి పెద్దలు ఒమ్మి నరసింగరావు యాదవ్ (వంశీ మాస్టర్) పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకి ర్యాలీ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ ర్యాలీకి అధిక సంఖ్యలో బహుజనుల%శీ%త హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశానికి భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రరావుయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, ఎలమంచిలి, చోడవరం, తదితర ప్రాంతాల నుంచి యాదవ సంఘము పెద్దలు, బహుజన నాయకులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇకపై ఎవరికి ఎటువంటి సమస్యలు ఎదురైనా సంఘటితంగా పోరాడి సాధించుకుందామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పిల్లా వెంకటేశ్వరరావు యాదవ్, ఒమ్మి నూకరాజు యాదవ్, సీతన్న అగ్రహారం గ్రామానికి చెందిన వల్లా కృష్ణ (బుజ్జి) యాదవ్, నమ్మి రాజబాబు, బీసీవై పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జోగా చంద్రమౌళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

110 కిలోల గంజాయి పట్టివేత...

విశాలాంధ్ర -యస్. రాయవరం : మండలంలోని అడ్డు రోడ్డు జాతీయ రహదారి సమీపంలో 110 గంజాయిను స్వాధీనం చేసుకున్నట్లు నక్కపల్లి రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్ రామకృష్ణ తెలిపారు గురువారం ఆయన అడ్డరోడ్డు ఉన్న సర్కిల్ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చిన పక్కా సమాచారంతో ఇంచార్జ్ ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో తమ సిబ్బంది తనిఖీలు చేయగా అడ్డరోడ్డు సమీపంలోని ఒక ప్రైవేటు లేఅవుట్ లోని కారు నిలిపి ఉండడంతో తనిఖీ చేశారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో ఆదేశాలతో నర్సీపట్నం డిఎస్పి మోహన్ సూచనలతో తనిఖీలు చేయడం వల్ల వలన 22 ప్యాకెట్ల సుమారు 110 కేజీల గంజాయిను గుర్తించమన్నారు. ఈ గంజాయిను ఒరిస్సా రాష్ట్రం నుండి కారులో తీసుకెళు తుండగా పట్టుకోవడం జరిగిందని అయితే తప్పుడు ఏపీ రిజిస్ట్రేషన్ నెంబర్ బోర్డు తో వెళ్తుందని లోతుగా విచారం చేయగా రాజస్థాన్ రాష్ట్ర రిజిస్ట్రేషన్ నెంబర్ బోర్డు గల కారు అని గుర్తించినట్లు వెల్లడించారు. ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసామని ఇందులో భాగస్వామి అయినా మరో ఇద్దరు వ్యక్తులు త్వరలో అరెస్టు చేయడం జరుగుతుందని తెలిపారు.

సేవా కార్యక్రమాల నడుమ భీశెట్టి

- జగన్ జన్మదిన వేడుకలు

హాజరైన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర -అనకాపల్లి: వివిధ సేవా కార్యక్రమాల నడుమ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బీసెట్టి జగన్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కొత్తూరు పంచాయతీ శారదా నగర్ లో గల ఆయన కార్యాలయంలో ఏఎస్ రాజా వాలంటరీ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న రక్తదాన శిబిరం లో జగన్ అభి మానులు, మిత్రులు, శ్రేయో భిలాషులు సుమారు 70 మంది స్వచ్ఛం దంగా వచ్చి రక్తం దానం చేసి అభిమానాన్ని చాటుకు న్నారు. ఇదిలా ఉండగా జగన్ ను ఆశీర్వదించడానికి మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, అదీప్ రారాజు లతో పాటు ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసీపీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, జాజుల రమేష్ తదితరులు హాజరై కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. వీరితోపాటు జగన్ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ శుభాభినందనలను అందజేశారు.

పీఎం పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలి : కలెక్టరు విజయ కృష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అదికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా అదికారులతో నిర్వహించిన సమా వేశంలో అమె మాట్లాడుతూ జనవరి 8వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అచ్చుతాపురం, నక్కపల్లిలలో శంఖుస్థాపన కార్యక్రమాలను విశాఖపట్నంలో నిర్వహించే బహిరంగసభ నుండి వర్చువల్ గాని నిర్వహిస్తారని, ఇక్కడి ప్రజలతో ముఖాముఖి సంభాషిస్తారని తెలిపారు. ప్రధాన మంత్రి పర్యటన కార్యక్రమం విజయవంతం చేయుటకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. అచ్చుతాపురంలో అనకాపల్లి, రెవిన్యూడివిజినల్ అదికారి షేక్ ఆయిషా, నక్కపల్లిలో నర్సీపట్నం రెవిన్యూ డివిజినల్ అధికారి వి.వి.రమణ లకు వర్చువల్ ఏర్పాట్లు బాధ్యతలు అప్పగించారు. బస్సులు, బోజన ఏర్పాట్లు బాధ్యతలను జిల్లా రవాణా అధికారి, సివిల్ సప్లయి అదికారి, జిల్లా పంచాయతీ అదికారులకు అప్పగించి, ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. మొత్తం కార్యక్రమం సమన్వయం చేసుకొనుటకు కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలని తెలిపారు.

పెన్షన్లు ఇస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులపై విచారణ

తాసిల్దార్ పి శ్రీనివాసరావు ఎంపీడీవో మేరీ రోజ్

విశాలాంధ్ర-గొలుగొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల పెన్షన్ దారులకు పంపిణీ చేసే పెన్షన్ లో డబ్బులు వసూలు చేస్తున్నారని ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి పూర్తి నివేదిక ఉన్నతాధికారులకు అందజేయడం జరుగుతుందని తాసిల్దార్ ఈ శ్రీనివాసరావు ఎంపీడీవో మేరీ రోజ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఇటీవల పంపిణీ చేసిన పెన్షన్ లో 28 మంది లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేశారని ఉన్నతాధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయడంతో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ఆయా లబ్ధిదారుల నుండి సమాచారం సేకరించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు అందరినుండి ప్యాకేజించిన సమాచారం ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందన్నారు. పెన్షన్ పంపిణీలు ఎవరైనా పెన్షన్ దారులు నుండి డబ్బులు వసూలు చేసినట్లయితే అలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-కశింకోట : మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జన్మదిన వారోత్సవాలు భాగంగా రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు ఆధ్వర్యంలో , ఐదవ రోజు బుచ్చియ్య పేట. కొత్తపల్లి. పేరంటాపాలెం గ్రామాల్లో నాలుగు వందల మంది మహిళలకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, చీరలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ బీమరశెట్టి రామకృష్ణ (రాంకీ) ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ ,కొణతాల రామకృష్ణ పుట్టినరోజు వారోత్సవాలు వారం రోజుల పాటు ఘనంగా నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు, కూటమి నాయకుల కు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు . రాంకీ చేతుల మీదగా చీరలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమం లో జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి, వేగి గోపికృష్ణ, సిదిరెడ్డి శ్రీనివాసరావు, ఒమ్మి సత్యనారాయణ, గొంతిన చిరంజీవి , ఎన్టీఆర్ హాస్పటల్ కమిటీ డైరెక్టర్ ఉల్లింగల రమేష్, నయినంశెట్టి రమణారావు ,కర్రి సత్యనారాయణ, ఓమ్మి శ్రీనివాసరావు, కలిగట్ల సింహాద్రి, మాజీ సర్పంచ్ బుద్ధిరెడ్డి గంగయ్య ,సిద్దిరెడ్డి సూర్యనారాయణ ,తిర్రి చిరంజీవి , బుద్ధిరెడ్డి అప్పుడు, షేక్ దర్గా, ఎస్.కె బాబర్ , జెర్రిపోతులు నూక నాయుడు,గొంతిని గంగాధర్ ఆంధ్రా ప్రసాద్, మందపల్లి శివ ,చిరంజీవి , కర్రీ గోవింద ,మళ్ల బాబు, బలిజి మునిలి నాయుడు, గొంతిని ఈశ్వరరావు ,దుద్దెటి శ్రీను, దొడ్డి నాగేశ్వరరావు , వెంకటలక్ష్మి ,అప్పారావు, మణికంత, సంజీవి ,వీర మహిళలు లక్ష్మి ,కూటమి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్తుకు అంతరాయం

విశాలాంధ్ర-కేకోటపాడు: స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గొందుపాలెం ఫీడర్ లో శుక్రవారం సాంకేతిక పనులు నిర్వహిస్తున్నందున పలు గ్రామాల్లో విద్యుత్కు అంతరాయం కలుగుతుందని సబ్ స్టేషన్ ఏఈ చంద్రశేఖర్ తెలిపారు. గుండు పాలెం ఫీడర్ లో ఉన్న గుల్లేపల్లి చౌడువాడ గుండు పాలెం మల్లం పాలెం గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 వరకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందని ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

పది విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర -యస్. రాయవరం: మండలంలో గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు డిసిఇబి స్టడీ మెటీరియల్ లను ఉచితంగా పంపిణీ చేశారు. స్పందన చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన ఈ పుస్తకాలను మాజీ సర్పంచ్ ఎన్ .వెంకట రాజు చేతులమీదుగా అందజేశారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ... త్వరలో జరిగే 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులు సిద్ధం కావాలని మానసిక ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తే మంచి ఉత్తీర్ణత సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శ పబ్లిక్ స్కూల్ కస్పాండెంట్ సీతారామరాజు ,స్పందన చేయూత ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ అనిల్ వర్మ, సురేష్ రాజు, రిటైర్డ్ సీనియర్ ఉపాధ్యాయుడు జోగినాయుడు, స్థానిక ప్రధానోపాధ్యాయులు నాగన్న దొర తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర -మాడుగుల: మండల విద్యాశాఖ అధికారులు పాండు రంగారావు, దేవుడమ్మను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మాడుగుల మండల బృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు ఇద్దరు మాట్లాడుతూ మండలంలో ఎటువంటి విద్యాపరమైన సమస్యలున్న మేము వెంటనే పరిష్కరిస్తామని ఉపాధ్యాయులతో ప్రేమతో వ్యవహరిస్తూ వారి బాధ్యతలను చక్కగా చేసేటట్లు మా వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం యూటీఎఫ్ క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి చంద్ర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్నటువంటి ఇంక్రిమెంట్లు గానీ ఎస్సార్ వర్కులు గాని ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పనులు వెంట వెంటనే చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షు లు జగ్గారావు గారు సత్తిబాబు జనరల్ సెక్రటరీ ఆదారి అప్పారావు, కిషోర్, రమణ కుమారి, సత్యనారాయణ రామారావు, శివ ,రమణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కాని సమావేశాలెందుకు?

-మండల పరిషత్ సమావేశంలో అధికారులను ప్రశ్నించిన ఎంపిటీసీలు, సర్పంచ్‌లు

సమావేశం జరుగుతున్న దృశ్యం

ప్రశ్నిస్తున్న ఎంపిటిసి కొంతం నరేష్

విశాలాంధ్ర-పాయకరావుపేట: సమస్యలు పరిష్కారం కాని సమావేశాలు, గ్రామసభలు, సదస్సులు ఎందుకని మండల పరిషత్ సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు అధికారులను ప్రశ్నించారు. పాయకరావుపేట మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఇసరపు పార్వతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు శాఖల అధికారులు వారి శాఖ అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. మాసాహెబ్‌పేట ఎంపిటిసి కొంతం నరేష్ (దివాణం) మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు, గ్రామసభలు నిర్వహించారని వాటిలో ఎన్ని దరఖాస్తులు అధికారుల దృష్టికి వచ్చాయి? ఎన్ని పరిష్కారం అయ్యాయని ప్రశ్నించారు. గ్రామాల్లో జరుగుతున్న సదస్సులు, గ్రామసభలు, ప్రభుత్వ కార్యక్రమాలకు ఎంపిటిసిలకు, సర్పంచ్‌లకు సమాచారం ఉండడం లేదన్నారు. మండల పరిషత్ సమావేశంలో గత సమావేశంలో చర్చించిన విషయాలపై చర్చలు జరగటం లేదని, వాటి పరిష్కారం ఉండటం లేదన్నారు. ప్రతీ సమావేశంలో సమస్యలు చెప్పుకుంటూ పోతున్నామేగాని పరిష్కారం కావడంలేదన్నారు. సమావేశాల్లో అనధికారుల పాత్ర ఏమిటని ప్రశ్నించారు. శ్రీరాంపురం సర్పంచ్ గారా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు తీరడం లేదన్నారు. ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు ఎప్పటికప్పుడు పీకేస్తున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్‌కు ఇచ్చిన సమస్యలు పరిష్కారం కావడం లేదంటే అధికారులు ఏవిధంగా పనిచేస్తున్నారో అర్థం అవుతుందన్నారు. సముద్ర తీరం వెంట మొక్కలు నాటక పోవడం వలన సముద్రం కోతకు గురవుతుందని తెలిపారు. దక్కన్ పరిశ్రమ బస్సులు వేగంగా తిరగడం వలన ప్రజలు మృత్యువాత పడుతున్నారని, పరిశ్రమకు వెళ్లే రహదారిలో స్టాప్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. శ్రీరాంపురం గ్రామంలో శిథిలమైన సామూహిక మరుగుదొడ్లను కూల్చివేయాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. వెలుగు పథకాలు ఎన్నో ఉన్నా వాటి పట్ల ఎవరికి అవగాహన లేదన్నారు. శ్రీరాంపురం మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరినా నేటికి అధికారులు స్పందించలేదన్నారు. శ్రీనిధి రుణాలు ఎందుకు ఇవ్వడం లేదని ఎంపిటిసి మల్లపురెడ్డి రమాకుమారి ప్రశ్నించారు. జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో పైపులైన్లు ఏర్పాటు కోసం రోడ్లు కట్ చేసి వదిలేశారని, వాటిని ఎవరు పూడుస్తారని గోపాలపట్నం సర్పంచ్ పన్నీరు పాపారావు ప్రశ్నించారు. పాయకరావుపేటలో కోతులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మౌలిక అవసరాలు గుర్తించాలని మండల పరిషత్ సూపరిండెంటు సీహెచ్ఆర్‌కె వర్మ కోరారు. పంచాయతీలు విద్యుత్ బకాయిలు రూ.1.48 కోట్లు ఉన్నాయని విద్యుత్ ఏఈ మహంకాళి నకట్ట నుండి ముతా ఆనకట్ట వరకు ఎడమ వైపు రక్షణగోడ నిర్మించేందుకు రూ.88కోట్లతో ప్రతిపాధనలు పంపామని, రూ.31.40లక్షలతో సాగునీటి కాలవల స్లూయిజ్‌ల వద్ద తలుపులు ఏర్పాటుకు నిధులు విడుదలైనట్లు ఇరిగేషన్ ఏఈ శ్రీరామమూర్తి తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్ ఎంపిపి పల్లెల మణికంఠ స్వామి, పంచాయతీ రాజ్ డీఈఈ హరి, డీటీ రాజేంద్రప్రసాద్, ఒపిటిసిలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

4న ఏఎల్ పురం పంచాయతీలో గ్రామసభ

సర్పంచ్ 'లోచల సుజాత'

విశాలాంధ్ర-గొలుగొండ : ఈనెల 4న ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీ కార్యాలయంలో గ్రామాభివృద్ధి కై గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ సర్పంచ్ లోచల సుజాత తెలిపారు. గురువారం స్థానిక విలేకరులతో సర్పంచి లోచల సుజాత మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఏ ఎల్ పురంలో 10గంటలకు నిర్వహించే చర్చా కార్యక్రమంలో విధిగా ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొనాలని అలాగే తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆమె కోరారు.

గండి రవికుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

విశాలాంధ్ర-సబ్బవరం: పెందుర్తి నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకులు గండి రవికుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా అయన స్వగృహంలో బుధవారం జరిగిన నూతన సంవత్సర వేడుకలకు పెందుర్తి నియోజకవర్గంలోని వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, వైసీపీ నేతలు,కార్యకర్తలు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు దుస్సాలువ కప్పి పూలగుచ్చాలతో సత్కరిర్.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి కొత్త సంవత్సరం లో ఆయురారోగ్యాలు ఇవ్వాలిని, భోగభాగ్యాలు ఇవ్వాలని, అభివృద్ధి పదంలో పయనించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కర్రి బాబు ,యువజన విభాగం అధ్యక్షులు యద్ల నాయుడు ,సర్పంచ్లు ధెడ్డం ప్రసాద్ ,పెద్దిశెట్టి శేఖర్ ,పిల్లల అప్పలనాయుడు,నేబర్తి శ్రీనివాసరావు ,ఉగ్గిన నాయుడు ,ఐ డి బాబు , దాడి నూకరాజు , ముమ్మన కొండబాబు ,ఉప సర్పంచ్లు సిరపరపు వాసు , దుర్గాప్రసాద్ , యర్రంశెట్టి రాము ,ధనిమిరెడ్డి శ్రీనివాసరావు ,బలిరెడ్డి రాము , కనకరాజు , ప్రసాద్ ,బుదిరెడ్ల రామకృష్ణ , కోన సంజీవరావు , తుంపాల శివ , ధూలి నరేష్ ,లగిశెట్టి కుమార్ , మొల్లి చిన్నారావు ,గండి రవికుమార్ యువ సైన్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

జి.గంగవరం మాజీ సర్పంచ్ సబ్బవరం వెంకటరమణ

విశాలాంధ్ర-మాకవరపాలెం: గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జి. గంగవరం మాజీ సర్పంచ్ సబ్బవరం వెంకటరమణ అన్నారు.ఈ పంచాయతీలో గురు వారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగవరం మాజీ సర్పంచ్ వెంకటరమణ మాట్లాడుతూ గ్రామంలో ఏమేమి సమస్యలు ఉన్నాయి ఎవరికైనా సరే ఇల్లు కట్టుకోవాలనుకున్న వాళ్ళు ఇల్లు లేని వాళ్ళు, ప్రతి ఇంటికి బాత్రూం ఉండాలని చెప్పడం జరిగింది.వీధిలైట్లుగురించి,సీతన్న అగ్రహారంలో స్మశానం, సీసీ రోడ్డు సంక్రాతి పండగ అయిపోయిన తర్వాత స్టార్ట్ చేయడం జరుగుతుంది,ఊర్లో ఉన్న వీధి కుక్కల గురించి కూడా చర్చించడం జరిగింది,ఎవరికైనా సరే రైతులు ఎవరైనా సరే తన భూములకి మట్టి రోడ్లు వేసుకోవాలనుకుంటే వాళ్ల ఉపాధి హామీ పథకంలో పెట్టి మట్టి రోడ్డు వేయుస్తానన్నారు , అంగన్వాడి స్కూలు మరుగుదొడ్లు సరిగ్గా లేకపోవడం వల్ల దాని గురించి చర్చించడం జరిగింది,ఊర్లోకమిటీ హాల్ గురించి కూడా చర్చించడం జరిగింది, కాలవల గురించి కూడా చర్చించడం జరిగింది, వాటర్ సమస్య గురించి కూడా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలోగ సెక్రెటరీ జ్యోతి , టిడిపి ప్రెసిడెంట్ సబ్బవరపు రమణ , జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చప్పా నానాజీ , బిజెపి నాయకుడుబంగారు ఎర్రి నాయుడు, టిడిపి వైస్ ప్రెసిడెంట్ టిడిపి సీనియర్ నాయకుడు వల్లా బాబులు , విఆర్పి సునీత పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర-సబ్బవరం: రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు శాశ్వత పరిష్కారం అవుతాయని డిప్యూటీ తహాశీల్దార్ సి. హెచ్.అప్పారావు అన్నారు. మండలంలోని ఆరిపాక రెవెన్యూ గ్రామంలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై 52 అర్జీలు అందినట్లు స్థానిక డిప్యూటీ తాసిల్దార్ సి. హెచ్.అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన అర్జీలను దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శరగడం ఝాన్సీలక్ష్మి రాణి, సర్పంచ్ పాలిశెట్టి పార్వతి, కూటమి నేతలు ఆడారి నాగరాజు, పిన్నమరాజు సత్యనారాయణ రాజు, కాళ్ళ శ్రీను,వెంకట అప్పారావు,భూ రీ సర్వే డిటి ఎం.గణపతిరావు , వెలుగు సర్వేయర్ రాంబాబు, వీఆర్వో బి.అప్పలరాజు, విలేజ్ సర్వేయర్ రవితేజ,వి ఆర్ ఏ ఆరిపాక నర్సింగరావు,రెవెన్యూ సిబ్బంది ,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపదహర శ్రీనివాస క్షేత్రానికి చైర్మన్ గా వింజమూరి శంకర్

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం కోపరేటివ్ కాలనీలో వేంచేసిన శ్రీదేవి భూదేవి సమేత ఆపదహర శ్రీనివాసుని క్షేత్రానికి కార్య వర్గాన్ని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఏర్పాటు చేశారు. చైర్మన్ గా వింజమూరి శంకర్, డైరెక్టర్లు గా జె. కాశీరాజు, జి.వి.ఏ.ఎన్.మూర్తి, వీరనాల చినబాబు, ఉపాధ్యాయుల శ్రీనివాస్, ముక్కవిల్లి విస్సు, జివిపి రాజావర్మ(పార్దు), టి. కృష్ణవేణి, ఎస్. లక్ష్మీ, శాంత కుమారి, పి. సత్యవతి, చావలి నూకరాజు(ఖాదీ పంతులు), పి.అప్పారావు, మొల్లు రాజు, బి. నరసింగరావు, బొబ్బిలి శ్యామ్, జి. కనక మహాలక్ష్మి, మండల అప్పారావు, ఆదిరెడ్డి వెంకటహేమలత, బి. కనకమహాలక్ష్మి, దొడ్డి వీర్రాజు, పి.సన్యాసిరావు, భూపతి జనార్ధనరావు, దాడి వెంకటలక్ష్మి, ఈర్లే వెంకటేష్, దాచేపల్లి గుప్తా, కర్రి రుక్మిణి కుమారి, బోను రాజు, పిన్నమరాజు రమేష్, ఎరికిరెడ్డి డి.ఎల్. నారాయణ, ఎడ్ల రమణమూర్తి, నౌడు సోమేష్, శ్రీనాధు చంద్రశేఖర్, గొర్లె బలరాం, ఎలుగుబంటి సోమరాజు, పెన్నం రాజు మరియు పూసర్ల కిరణ్ తదితరులు ఉన్నారు కొత్తగా ఏర్పాటు చేసిన బోర్డు సభ్యులచే ఎమ్మెల్యే బుధవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేయించారు ఆపదహర శ్రీనివాసుని క్షేత్రం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని చైర్మన్ గా ఎన్నికైన ఇంజమూరి శంకర్ బోర్డు సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ గూనూరు వెంకట సత్యనారాయణ, వార్డు నెంబర్లు టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎం లకు కమిటీ చైర్మన్ లకు ఒకరోజు శిక్షణ ...

విశాలాంధ్ర-చోడవరం :ఏ.పి. సమగ్ర శిక్ష - పాఠశాల విద్య ఆదేశానుసారం చోడవరం మండలంలో గల 61 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ లకు గురువారం మండల స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో చోడవరం మండలం విద్యాశాఖాధికారులు తిరుపతిరావు సింహాచలం ఆధ్వర్యంలో జరిగిన ఈశిక్షణా కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ -ఏర్పాటు, విధులు, బాధ్యతలు ,బాలల హక్కులు -పరిరక్షణ, పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాల నిర్వహణ-విధి విధానాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, పాఠశాలల సామాజిక తనిఖీ, పాఠశాలల అబివృద్ధి -ప్రజల భాగస్వామ్యం, సమకాలీన సమస్యలు-పరిష్కారాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంనకు శిక్షకులుగా ఉపాధ్యాయులు కొండలరావు, గంగాధర్,రమేష్ లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కె.వి.యమ్.నాయుడు, సుబ్రహ్మణ్యం, రవిశంకర్ నాగలక్ష్మి పాల్గొన్నారు.

జీవధార్ రక్తదాన శిబిరానికి పలువురికి ఆహ్వానాలు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరంలో ఈ నెల ఐదున సి.డి.వి.ఎం కమ్యూనిటీ సద్భావ టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీవధార రక్తదాన శిబిరానికి ఆహ్వానం పలుకుతూ 11వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో న్యాయమూర్తులు, న్యాయవాదులకు గురువారం ఆహ్వానం అందజేశారు. జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో పాఠశాల హెచ్.ఎం.లు స్కూల్ కమిటీ చైర్మన్ లకు, యువతకు రక్తదాన శిబిరం ఆహ్వానాలు అందజేశారు. రక్తదానం మరొకరికి ప్రాణదానమని, రక్తదానం ప్రాముఖ్యతను పలువురికి అవగాహన కల్పిస్తూ, యువత ఉద్యోగులు, వాణిజ్య వ్యాపారులకు ఆహ్వానాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.డి.వి.ఎం కమ్యూనిటీ అడ్మిన్ కొప్పాక రాజేష్, సద్భావ టీం సభ్యులు ఉప్పల రజిని తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లపై అధికారులు విచారణ

విశాలాంధ్ర-పాయకరావుపేట: ఐవిఆర్ఎస్ ద్వారా పింఛనుదారులకు వచ్చిన కాల్స్‌పై జిల్లా కలెక్టర్ స్పందించారు. పింఛను పంపిణీలో లోపాలు జరుగుతున్నాయంటూ ఐవిఆర్ఎస్ ద్వారా తెలుసుకున్న అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో విచారణ చేపట్టారు. 15 గ్రామాలకు చెందిన 32మంది పింఛనుదారుల ఇంటింటికి వెళ్లి విచారణ నిర్వహించారు. పింఛను పంపిణీలో లోపాలు ఏమిటని ప్రశ్నిస్తూ వీడియోలు, ఫోటోలు తీసుకొని రికార్డు చేశారు. అయితే పింఛను పంపిణీలో ఐవిఆర్ఎస్ కాల్స్ వచ్చినపుడు తప్పుగా బటన్ నొక్కి ఉంటామని పింఛనుదారులు చెప్పినట్లు అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి జి.వి.లక్ష్మి, ఎంపీడీఓ జయప్రకాశరావు, తహాశీల్దార్ జి.సత్యనారాయణ, ఈఓపీఆర్‌డి సీహెచ్ చంద్రశేఖర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నాటు సార తయారీ స్థావరాలపై దాడులు

3 వేల లీటర్ల పులుపు ధ్వంసం

విశాలాంధ్ర-నర్సీపట్నం: నర్సీపట్నం రూరల్ ఎస్సై పి.రాజారావు మండలంలోని ధర్మాసాగరం గ్రామ శివారులో నాటు సారా తయారీకి సంబంధించిన స్థావరాలపై దాడులు చేశారు. నాటు సారా తయారీకి ఉపయోగించే పులుపు 3 వేల పులుపు ధ్వంసం చేయడం జరిగిందని ఎస్సై రాజారావు చెప్పారు. అదేవిధంగా నాటు సార తయారీకి ఉపయోగించే సామగ్రిని కూడా ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా నాటుసార తయారీ, అమ్మకాలు, అక్రమంగా మద్యం అమ్మకాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ సారా మద్యం వ్యాపారం నిర్వహించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

నూతన సంవత్సర వేడుకలలో ఎంవిఆర్

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా కేంద్రంలో గల నర్సింగరావుపేటలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ముత్యాల గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతి నిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంవీ ఆర్ కు పూలమాలలు, పుష్పగుచ్చాలు అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంవిఆర్ మాట్లాడుతూ.. నూతన సంవ త్సరంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధం గా ఏపీ తెలంగాణతో పాటు దేశ విదేశాల్లో వున్న తెలుగు వారందరూ సుఖ సంతో షాలతో వర్ధిల్లాలని ఎంవిఆర్ కాంక్షిస్తూ..అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు 2024 ఏడాదికి వీడ్కోలు పలుకు తూ డిసెంబర్ 31 అర్ధరాత్రి 12 గంటలకు 2025 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అభిమానులు ఏర్పా టు చేసిన న్యూ ఇయర్ కేక్ ను ఎం విఆర్ కట్ చేసారు. హ్యాపీ న్యూ ఇయర్ అంటూ కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, అభిమానులు ఎంవిఆర్ కు నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంవిఆర్ తనయులు సతీష్ బాబు, సంజ య్ బాబు ల మిత్ర బృందం భారీ బాణాసంచా కాల్పులతో కేరింతలు కొడుతూ న్యూ ఇయర్ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో ముత్యాల సంజయ్ బాబు, సతీష్ బాబు, రాజబాబు సంజయ్ మిత్రబృందం , ఎంవిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని పరిశీలించిన సిఐ ఎల్. రామకృష్ణ

విశాలాంధ్ర-యస్. రాయవరం : మండలంలోని లింగరాజుపాలెం గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహంను గుర్తుతెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి ధ్వంసం చేయడం జరిగింది అదేవిధంగా దగ్గర్లో ఉన్న ప్రైవేట్ స్కూల్ బస్సు దాన్ని కూడా పగలగొట్టారు .దీంతో క్షత్రియ సేవా సమితి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గురువారం సీఐ రామకృష్ణ ,ఇంచార్జ్ ఎస్ఐ రమేష్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామ పెద్దలతో ఈ విషయమై చర్చించారు సంఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దలకు పోలీసులు హామీ ఇచ్చారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడుని కలిసిన దూళి

విశాలాంధ్ర-రాంబిల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని నర్సీపట్నం లో ఆయన ఇంటి వద్ద యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం హరిపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు గురువారం నాడు మర్యాదపూర్వకంగా ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలును తెలియజేసినట్లు తెలిపారు.స్పీకర్ ని కలిసిన వాళ్లలో టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం తాత బాబు, తెలుగుదేశం నాయకులు గొలగాన అప్పారావు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు కోన అప్పల నాయుడు తదితరులు ఉన్నారు.

అమూల్ డెయిరీ రైతులకు బోనస్ పంపిణీ

విశాలాంధ్ర-చోడవరం : జనవరి 2, మండలంలోని బెన్నవోలు గ్రామంలో గురువారం అమూల్ డైరీ లో సభ్యులైన పాడి రైతులకు బోనస్ గా బిర్యాని బేసిన్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ మూడెడ్ల శంకరరావు చేతుల మీదుగా అమూల్ పాడి రైతులకు బిర్యానీ బేసిన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమూల్ డైరీ ఇంచార్జ్ సాయికిరణ్, అమూల్ డైరీ సెక్రెటరీ కంఠంరెడ్డి రమాదేవి, రెండో వార్డ్ మెంబర్ మొల్లి గోవింద్, కంఠ%శీ%రెడ్డి రామాంజనేయ, నిట్ట రమణ బాబు, మజ్జి గోవింద్, మజ్జి రమణబాబు, పండూరు దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.